19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 9 నవంబరు 2025 | పేజీలు 16




## మండలంలో 10 నుంచి గ్రామసభలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: డైరెక్టర్, సర్వే సెటిల్మెంట్స్ ల్యాండ్ రికార్డ్స్ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జాయింట్ ఎల్. పి. ఎం., స్ప్లిటింగ్ చేయు నిమిత్తము చీమకుర్తి మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 10వ తేదీ రంగసాయపురం లో జరిగే గ్రామసభ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, నేకునంబాదులో గ్రామసభ మధ్యాహ్నం 2:00 నుండి 4.30 గంటల వరకు, 11వ తేదీ బండ్లమూడిలో గ్రామసభ ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు, తొర్రగుడిపాడులో ఉదయం 11-45 నుంచి 1.30 గంటల వరకు, ఎర్రగుడిపాడులో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు, 12వ తేదీ పి.నాయుడుపాలెంలో ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు, కేవీ అగ్రహారంలో ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు, 13వ తేదీ మంచికలపాడు లో గ్రామసభ ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, 13వ తేది ఆర్. ఎల్. పురంలో గ్రామసభ ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు, 14వ తేది పులికొండ గ్రామసభ 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మైలవరంలో ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, 15వ తేది పెడతలపూడిలో గ్రామసభ ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు, బూసరపల్లిలో గ్రామసభ ఉదయం 11-45 గంటల నుంచి 1.30 గంటల వరకు, జి. ఎల్. పురంలో గ్రామసభ 2.00 గంటల నుంచి 4.30 గంటల వరకు జరుగుతుందని, గ్రామ సభల్లో తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, డిప్యూటీ తాసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ హెరాల్డ్ మోజెస్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ తదితరులు పాల్గొంటారని, గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ల్యాండ్ సర్వే ఆఫీసర్ హెరాల్డ్ మోజెస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర జెవివి అధ్యక్షుడిని సత్కరించిన గౌస్‌బాషా



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:జనవిజ్ఞాన వేదిక రాష్ట్రఅధ్యక్షులు, శాసన మండలి మాజీసభ్యులు కె.యస్.లక్ష్మణరావును మండల జెవివి అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి షేక్ గౌస్ బాషా సత్కరించారు. శనివారం కనిగిరిలో జరిగిన వెలుగొండ జలాల సాధన సదస్సుకు వచ్చిన లక్ష్మణరావును గౌస్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో చేపడుతున్న సమాజసేవలు అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక ద్వారా నిర్వహించే కార్యక్రమాలను వివరించగా లక్ష్మణరావు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించి జెవివిని బలోపేతం చేయాలని గౌస్ బాషాకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జెవివి నాయకులు ఉన్నారు.

## ధోతి ఫంక్షన్ వేడుకలో కదిరి కుటుంబ సభ్యులు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రక్షిత ఫార్మసీ అధినేత చందన ఆంజనేయ పట్టాభి రామేశ్వరావు మనవళ్లు సోహుమ్ అనయ్, ఆరుష్ షివ్‌ల ధోతి ఫంక్షన్ వేడుక శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని సోహుమ్ అనయ్, ఆరుష్ షివ్‌లను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ అధినేత తాతా రావు దంపతులు, కదిరి ప్రకాశ్ రావు, కదిరి పార్థసారథి, కదిరి బాలకృష్ణ దంపతులు, అవినాష్ శౌరి దంపతులు, సుంకరి సృజన, అల్లు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూలు బస్సులు తనిఖీలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సంతనూతలపాడు కేంద్రంలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్ బస్సులను చెకింగ్ చేశారు. సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఫిట్నెస్ చెకింగ్, ఫైర్ సర్వీస్ యూనిట్లను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు వాహనాల డ్రైవర్లకు సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు పలు సూచనలు ఇచ్చారు.





# శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ శనివారం ఒంగోలులో పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని లాయర్ పేట సాయిబాబా దేవస్థానం నందు కనుమ హోమ్ ఫుడ్స్ వారి షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం 36వ డివిజన్ నిర్మల్ నగర్ నందు నిమ్మలపల్లి మోహన్ రావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అక్కడ నుండి నగరంలోని 32వ డివిజన్ గద్దలగుంట నందు తోట రామస్వామి గృహప్రవేశం వేడుకలో పాల్గొన్నారు. అనంతరం నగర పరిధిలోని కొత్త మామిడిపాలెం గ్రామం నందు మేదరమెట్ల వెంకటప్పయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అక్కడ నుండి ఒంగోలు మండలం దేవరంపాడు గ్రామం నందు ముప్పవరుప్పు శ్రీనివాసరావు కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు మండలం బొద్దులూరివారి పాలెం గ్రామం నందు తెలుగు దేశం పార్టీ నాయకులు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి: ఎమ్మెల్సీ



కనిగిరి, మేజర్‌న్యూస్: మూడు దశాబ్దాలుగా నిధుల లేమితో నత్తనడక నడుస్తున్న వెలుగొండ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 వేల కోట్లు కేటాయించి సంపూర్ణంగా పూర్తి చేయాలని శాసన మండలి మాజీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని డా.గురుబ్రహ్మం యోగా కేంద్రంలో జరిగిన వెలుగొండ సాధన సదస్సుకు కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో కేవలం 400 కోట్లు మాత్రమే వెలుగొండ ప్రాజెక్టుకు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 4వేల కోట్లు అవసరమైన ప్రాజెక్టును 2026 ఆగష్టు నాటికి ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. శుద్ధ వాగ్దానాలు మాని వెంటనే 4 వేల కోట్లను విడుదల చేసి బాగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కోసం ఐక్య కార్యాచరణను రూపొందించి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వెలుగొండ ప్రాజెక్ట్ ఆలోచన 1996లో ప్రారంభమై 2004లో పాలనా పరమైన అనుమతితో 960 కోట్ల అంచనాతో ప్రారంభమై 20 సంవత్సరాలు గడిచిందని, అంచనా వ్యయం నేటికి 10 వేల కోట్లకు పెరిగిందన్నారు. ఇప్పటి వరకు 6 వేల కోట్లు వ్యయం చేశారని, మరో 4 వేల కోట్లు కేటాయిస్తే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకుండా అభివృద్ధి పేరుతో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ భూములను, సంపదను కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు 4 వేల కోట్లు కేటాయించలేని రాష్ట్ర ప్రభుత్వం పోలవరం - నల్లమల సాగర్ పేరుతో 55 వేల కోట్లతో మరో భారీ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవ్వడం అవివేకమన్నారు. నీటిపారుదల ప్రాజెక్టు నిపుణులు రాచర్ల శివ ప్రసంగిస్తూ 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు, 15 లక్షల మందికి త్రాగు నీరు అందిస్తూ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వెలుగొండ ప్రాజెక్టు పట్ల అలసత్వం వహించడం తగదన్నారు. వెలుగొండ తూర్పు కాలువను మాకేరు ప్రాంతానికి అనుసంధానిస్తే కనిగిరి ప్రాంత వాసుల నీటి అవసరాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు ముక్కు బాలకృష్ణారెడ్డి, నీటిపారుదల నిపుణులు డా.యం.శ్యాంప్రసాద్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.తవ్వా సురేష్, కనిగిరి జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వి.మాల కొండారెడ్డి, యుటిఎఫ్ నేత మీగడ వెంకటేశ్వర రెడ్డి, వరికపుడిసెల ఉద్యమ నేత పల్నాడు శ్రీను, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి, డా.పి.చెన్న కృష్ణయ్య, జయప్రకాష్, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఎన్ఎస్‌కేఎఫ్‌డిసి రుణాలను సత్వరమే విడుదల చేయాలి:నారాయణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో జాతీయ సఫాయి కరం చారిఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సఫాయి కార్మికులకు అందజేసే సబ్సిడీ రుణాలను సత్వరమే విడుదల చేయాలని జాతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పొగడ్త నారాయణ తెలియచేశారు. శనివారం ఒంగోలు సఫాయి మజ్దూర్ కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కూటమిప్రభుత్వ హయాంలో సపాయి కార్మికులకు కార్పొరేషన్ ద్వారా అందించే సబ్సిడీ రుణాలను అందించడంలో జాప్యం జరుగుతుందన్నారు. ఆ రుణాల ద్వారా సఫాయి కార్మికుల జీవనోపాదుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కాలం దాటుతున్నప్పటికీ కూడా ఎస్సీ ఎస్టీలకు రుణాలతో పాటుగా ఎన్ఎస్ కేఎఫ్ డీసీ రుణాలు కూడా అందజేయకపోవడం బాధాకరమని అన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శికి అభినందనలు వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ముగింపుసభ కార్యక్రమాన్ని ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సభకు సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ రాష్ట్ర మహాసభలు కనివిని ఎరుగని రీతిలో విజయవంతం అయ్యాయి అన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన గుజ్జుల ఈశ్వరయ్యకు అభినందనలు వెల్లువెత్తాయి.

# ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత



**77 మందికి రూ 53.71 లక్షలు సీఎం రిలీఫ్ మంజూరు**
**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 77 మంది లబ్ధిదారులకు రూ.53.71లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. ఈ రోజు కొండపి నియోజకవర్గ పరిధిలో 77 మందికి 53 లక్షల 71 వేల రూపాయలు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1002 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 59 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఒక్క కొండపి నియోజక వర్గానికే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేశారంటే ముఖ్యమంత్రి గారికి పేద ప్రజల పట్ల ఉన్న చిత్త శుద్ధి, అంకిత భావంకు నిదర్శమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద ప్రతి నెలా 1వ తేదీన పేద ప్రజలకు పింఛన్లు అందచేయడం జరుగుచున్నదన్నారు. దీపం పథకం 2 ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ సుమారు 2700 రూపాయల ఆర్థిక లబ్ధి చేకూరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయంను అందచేయడం జరుగుచున్నదన్నారు. మత్స్యకార సేవలో ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలు వంతున, అలాగే ఆటో డ్రైవర్ల సేవలో ద్వారా సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

-క్విస్ కళాశాలలో ఘనంగా వేడుకలు
-వందేమాతర గీతాన్ని ఆలపించిన రెండు వేల మంది విద్యార్థులు





ఒంగోలు, మేజర్‌న్యూస్: వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆకార్యక్రమంలో భాగ ంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి తెలియజేశారు. బంకిమ్ చంద్ర చట్టర్జీ రాసిన వందే మాతర గేయం సామాన్యుల నుంచి ఉదారవాదులు, విద్వాంసులు, విప్లవకారులు వరకు కోట్లాది మందిలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని, ఐక్యతను చాటిందని - ఏక నినాదంతో ముందుకు సాగేలా చేసిన గేయం వందేమాతరం అని కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఎస్ ఎస్ ప్రాంత సంఘ్ శారీరిక్ ప్రముఖ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు వందేమాతరం గొప్పతనం గురించి, స్వాతంత్ర్య ఉద్యమం గురించి, దేశం గొప్పతనం గురించి వివరించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందే మాతరం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని ఆయన అన్నారు. అనంతరం 2000 మంది విద్యార్థులు ఒకేసారి వందేమాతర గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఎస్ అండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ గంట శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని స్టూడెంట్స్ డీన్ డాక్టర్ వాసుబాబు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ పీవోలు పర్యవేక్షించారు.

# ఇంటింటా 'స్వదేశీ' మన జీవన విధానంగా మారాలి

**బిజెపి నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**

మార్కాపురం, మేజర్ న్యూస్.

ఇంటింటా స్వదేశీ జీవన విధానంగా మారాలి అని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలునిచ్చారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ స్వదేశీ విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళు తున్న సందర్భంగా.. ఏలూరి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ  దేశ ప్రజలలో స్వదేశీ భావనను నాటేందుకు తీసుకొచ్చిన "ఇంటింటా స్వదేశీ - ప్రతి హృదయంలో స్వదేశీ" నినాదం ప్రతి భారతీయుడి జీవితంలో ఒక నిత్య సాధనగా మారాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహించడం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. దేశీయ వ్యవ సాయం, హస్తకళలు, సూక్ష్మ పరిశ్రమలు, సహకార సంస్థలు మరింత అభివృద్ధి చెందడానికి ఇది దోహదం చేస్తుందని డాక్టర్ ఏలూరి తెలిపారు. మన దేశ సంపద, మన చేతుల్లోనే ఉందన్న ఆయన మనం మన ఉత్పత్తులను వాడితేనే రైతు బాగుపడ తాడు, కార్మికుడు సుఖంగా జీవిస్తాడు, దేశం వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతుంది అని



అన్నారు. కాగా ప్రధాని మోదీ ప్రారంభించిన ఆత్మనిర్భర్ భారత్ ఉద్యమం దేశ స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని, స్వదేశీ భావన దానికి మూలస్తంభమని ఆయన తెలిపారు. స్వదేశీ అంటే కేవలం వస్తువులు కాదు, అది మన ఆత్మ గౌరవానికి ప్రతీక. ప్రతి ఇంట్లో స్వదేశీ స్ఫూర్తి వెలుగొందితేనే 'వికసిత భారత్' లక్ష్యం సాధ్యం అవుతుంది అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## మద్యం మత్తులో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పాతకూచిపూడిపల్లి గ్రామంలో మద్యం సేవించి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. పట్టణంలోని పాత కూచుపూడిపల్లికి చెందిన జొన్నగడ్డ సుజన్ (52)మేసన్ వర్కర్ మద్యానికి బానిసయ్యాడు. ఒక నెల రోజులుగా పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండి, తన భార్యను తరచూ వేధిస్తూ, నీవు కూలీ పనికి వెళ్లకపోతే నేను సహించను అంటూ గొడవలు పెట్టేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో భార్య నాలుగు రోజుల క్రితం తన చెల్లెలి ఇంటికి కందుకూరు వెళ్ళింది.వారి కుమార్తె శుక్రవారం ఉదయం తన అత్తమామల ఇంటికి (ఏబియం కాంపౌండ్, కనిగిరి) వెళ్లి, శనివారం తిరిగి ఇంటికి వచ్చేసరికి తన తండ్రి ఇంటి వరండాలో వైర్



తాడుతో ఉరివేసుకొని మృతి చెందడాన్ని గమనించింది. అక్కడ ఒక ఖాళీ 180 మి.లీ. మద్యం బాటిల్ కూడా కనిపించింది. ప్రాథమిక విచారణలో మద్యం సేవించి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. సంఘటన లో ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు.



## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆధునిక కవి, తత్వవేత్త కనకదాసు తన కీర్తనలతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందింపజేశారని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్లో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓతో పాటు బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఆయా శాఖల  సిబ్బంది, పలు సంఘాల నాయకులు కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ, కనకదాను భక్తులకు నేడు పండుగ రోజన్నారు. కర్నాటకలో జన్మించిన కనకదాసు కన్నడ భాషలో రచించిన కీర్తనలు ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. మన రాష్ట్రంలోని కర్నాటక సరిహద్దు ప్రాంతాల్లో ప్రతి ఇంటిలోనూ కనకదాసు చిత్రపటం ఉంటుందని, అక్కడి ప్రజలు ఆయనను ఎంతో భక్తితో పూజిస్తారని ఆయన తెలిపారు. నిర్మల జ్యోతి, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కనకదాసు రచనలను కొనియాడారు. బీసీ సంఘాల నాయకులు లంబు నాగేశ్వరరావు, రాచూరి శ్రీనివాసరావు, లంబు రాజేంద్ర, బక్కా సాంబశివరావు, బోలె శ్రీనివాసరావు, బోలె నాగేశ్వరరావు మాట్లాడారు.

## యాదవులు మాదిగలు మాలలు ఐక్యంగా ఉండాలి

**- ద్రావిడ దేశం కృష్ణారావు -**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాకు చెందిన ఆదాయ పన్ను ప్రిన్సిపల్ సెక్రెటరీ బూదాల కోటేశ్వరరావు ఐఆర్ఎస్ ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా శనివారం ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో పూర్వ విద్యార్థులచే వారికి సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కోటేశ్వరరావు ప్రసంగిస్తూ విద్యార్థి దశలో తాను ఎన్నో కష్టాలు పడి పట్టుదలతో తాను ఈ స్థాయికి వచ్చానని కాబట్టి బడుగు బలహీన వర్గాల వారి చెందిన విద్యార్థులందరూ బాగా చదివి ముందుకు రావాలని సూచించారు.  ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జై శ్రీ కృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు ప్రసంగిస్తూ బడుగు బలహీన వర్గాల వారికి కోటేశ్వరరావు సేవలు ఎనలేనివని భవిష్యత్తులో వారు మరింత సేవా కార్యక్రమంలో పాల్గొనటానికి రాజకీయాలకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో యాదవులు, మాదిగలు, మాలలు కలిసి ఒకే వేదిక పైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కృష్ణారావు అన్నారు. ద్రావిడ దేశం కృష్ణారావుతో పాటు ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా చిరంజీవి, వెనుకబడిన వర్గాల నాయకులు సిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, మహేష్ యాదవ్ కోటేశ్వరరావుని ఘనంగా సన్మానించారు.

## కొండ మంజులూరు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

పంగులూరు, మేజర్‌న్యూస్: జిల్లాస్థాయి స్కిల్ కాంపిటేషన్‌లో కొండ మంజులూరు హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం ఐ అనిత తెలిపారు. బాపట్లలోని కాపు కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా స్థాయి స్కిల్ కాంపిటీషన్లో రిటైల్ ఒకేషనల్ ట్రేడ్ విభాగంలో పీఎం శ్రీ కొండ మంజులూరు ఎస్సార్ జె ఆర్ వై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,  విద్యార్థులు సిహెచ్ పవన్ గోపికృష్ణ, సిహెచ్ హర్షవర్ధన్ రాజు, ఏ హర్షవర్ధన్, సిహెచ్. పూర్ణ నాగచరణ్ రాజులు మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రిటైల్ ట్రేడ్ ఇన్స్ట్రక్టర్ సిహెచ్. గంగాభవాని ప్రసాద్, విద్యార్థులను హెచ్ఎం ఐ.అనిత ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




జన్మదిన శుభాకాంక్షలు
అద్దంకి ప్రజలు మెచ్చిన నాయకుడు,
మన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు
స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్
ధర్మవరపు నాగేశ్వరరావు
మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్
చుండూరి మురళీ సుధాకరరావు
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ చైర్మన్
సింగరకొండ
గంజి శ్రీనివాసరావు
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్
సింగరకొండ
కుందారపు రామారావు
క్లస్టర్ ఇంచార్జ్
నర్రా సుబ్బారావు
కో క్లస్టర్ ఇన్‌ఛార్జి
యర్రాకుల రామాంజనేయులు
యూనిట్ ఇన్‌ఛార్జి
బిల్లపాటి రామాంజనేయులు
యూనిట్ ఇన్‌ఛార్జి
రంగిశెట్టి సాంబశివరావు
యూనిట్ ఇన్‌ఛార్జి
కంచర్ల ఏడుకొండలు
యూనిట్ ఇన్‌ఛార్జి


జన్మదిన శుభాకాంక్షలు
జనం మెచ్చిన నేత... జనం కోసం తపించే నేత....
మన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
ధూళిపాళ్ళ హనుమంతరావు
మండలపార్టీ అధ్యక్షులు,బల్లికురవ
కత్తి అశోక్
మండలపార్టీ ప్రధానకార్యదర్శి, బల్లికురవ
నూనె యోహాను
మండలపార్టీ ఉపాధ్యాక్షులు, బల్లికురవ



## టెన్నికాయిట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని ఎన్.ఆర్ అండ్ పీఎం బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఏపీ స్టేట్ 42 వ టెన్నికాయిట్ బాల బాలికల క్రీడా పోటీలను శనివారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని దీనితో జీవితంలో ఉన్నత ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ స్టాఫ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ నాగసూరి గ్రంథాలపై విశ్లేషణ

అద్దంకి, మేజర్‌న్యూస్: సాహితీ కౌముది ఆధ్వర్యంలో పుట్టంరాజు కళాక్షేత్రంలో జరిగిన డా. నాగసూరి వేణుగోపాల్ చానళ్ళ గురించి వ్రాసిన గ్రంథాలపై విశ్లేషణాత్మక పరిచయాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఆధునిక యుగంలో మీడియా మన జీవితంలో విడదీయరాని భాగంగా మారిందన్నారు. టెలివిజన్, పత్రికలు, రేడియో, సోషల్ మీడియా వంటి వేదికలు మన ఆలోచనలను, విలువలను, దైనందిన ప్రవర్తనను ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ పరిణామాన్ని నిశితంగా గమనించి, దానిని శాస్త్రీయ దృక్కోణంలో సమీక్షించినవారు డా. నాగసూరి వేణుగోపాల్ అని అన్నారు. వారణాసి రఘురామశర్మ ప్రార్ధనతో సభ ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా డా.నాగసూరి వేణు గోపాల్ పాల్గొన్నారు. టీవీ ముచ్చట్లు, సమాచారం బాట సంచలనాల వేట, చర్చనీయాంశాలుగా చానళ్ళు, ప్రశ్నార్థ కమైన విశ్వసనీయత, బుల్లితెర విశ్వరూపం, చానళ్ళ సందడి – టెక్నాలజి హడావుడి, మీడియా–సోషల్ మీడియా పుస్తకాలను గాడేపల్లి దివాకర దత్తు, జాగర్లమూడి ప్రతాప్, పాలపర్తి జ్యోతిష్మతి, ఇలపావులూరి శేషతల్ప శాయి, నారాయణం బాల సుబ్రహ్మణ్యం పుస్తకాలను పరిచయం చేసి సమీక్షలు చేశారు.



## డేవిడ్ సన్ సౌందర రాజ్ సాల్మన్‌కు జీవిత సాఫల్య అవార్డు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలం సాల్మన్ సెంటర్ గ్రామ పంచాయతీ కి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ డేవిడ్ సన్ సౌందర రాజ్ సాల్మన్ ని సన్మానించి జీవిత సాఫల్య పురస్కారంను శనివారం గుంటూరు మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.వీ.రమణ ఆచా ర్యులు అందజేశారు.ఎం.వీ.సుందరాచారి ప్రిన్సిపాల్,ప్రపంచ ప్రఖ్యాతి గాం చిన న్యూరాలజిస్ట్ డాక్టర్ రామకోటేశ్వరరావు,జింఖానా అమెరికా అధ్యక్షులు కె.రాజాల ఈ అవార్డును అందుకున్నారు.డాక్టర్ ఏ.డేవిడ్ సన్ సౌందర రాజ్ సాల్మన్ గత 31 సంవత్సరాలుగా హెచ్ ఐ వీ నిపుణులుగా ఉంటూ ఆ వ్యాధితో జీవిస్తున్న బాధితుల జీవితాలను మార్చిన సేవలను గుర్తించి నందు కు జీవిత సాఫల్య అవార్డును అందుకున్నారు. 1989 లో షాడోస్ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో హెచ్ ఐ వీ తో బాధ పడుతున్న అనేకమందికి వైద్య,శస్త్ర చికిత్స ప్యాలిటివ్ కేర్ అందిస్తు న్నారు. 1992 లో హెచ్ ఐ వీ రోగులకు వైద్యం అందించిన ప్రథమ వైద్యుని గా ఆయన నిలిచారు. కోవిడ్ సమయంలో కూడా ఆయన వైద్య సేవాలను అందించారు..ఏ ఆర్ టీ మందులు,ఆహారం పంపిణీ చేశారు. రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఆయన ఎన్నో అవార్డులు అందుకున్నారు.గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నుండి జీవిత సాఫల్య అవార్డును అందుకోవడం చాలా గొప్ప విష యం ఇదే బాటలో ఆయన కుమారుడు రాజా సాల్మన్ ముందుకు సాగుతున్నారు.

# మహిళామ తల్లులచే సుమంగళి పూజ





రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇసుక పల్లిలో వేంచేసి యున్నశ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు శనివారం మహిళా మ తల్లులచే జరిగిన సుమంగళి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ నలు మూలల నుంచి గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం సుమంగళి పూజకు అధిక సంఖ్యలో మహిళామ తల్లులు విచ్చేసి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ గ్రామ పెద్దలు పట్టణ ప్రముఖులు సదరు దేవాలయంలో జరుగుచున్న సుమంగళీ పూజా కార్యక్రమంనకు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసినారు 150 మంది మహిళామతల్లులు సుమంగళి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి సుమంగళి పూజా కార్యక్రమం నిర్వహించినారు తదనంతరము మహా సంకల్పము మహిళామతల్లులు లలితా సహస్రనామ పారాయణ శ్రీ సూక్త పఠనము చేసి ఉన్నారు ఈ సందర్భంగా ఆగమ పండితులు, అర్చక స్వాముల చే భక్తులకు పండిత ఆశీర్వచనము జరిగినది తనంతరము కార్య నిర్వాహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు అయ్యవారి శేష పట్టు వస్త్రములతో శివ ప్రసాద్ ని సత్కరించినారు. ఈ సందర్భంగా అనగాని మాట్లా డుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఇసు కపల్లి దేవాలయంలో ఘనమైన పూజలు నిర్వహిస్తూ భక్తు లకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా నిత్యం పర్యవేక్షిస్తున్న ఈవో దివి వెంకట అప్పలాచార్యులను అభినందించారు. సుమంగళి పూజా కార్యక్రమంలో పాల్గొనిన భక్తులకు తీర్థప్రసాదములను అందచేశారు.

## భక్త కనకదాసు చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల



భక్త కనకదాసు జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు చిత్రపటానికి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం, హవేరీ జిల్లా బాడ గ్రామంలో 1509 సం.ఎలో కనకదాసు జన్మించాడని తెలిపారు. చిన్న వయసులోనే ఎంతో విద్యా భ్యాసం చేసి, సమాజాన్ని వివిధ కోణాలలో గమ నించిన ఆయన, నరసింహ స్తోత్రం, రామధాన్య చరిత్ర, మోహన తరంగిణి లాంటి కవిత్వాలను రచించాడని పేర్కొన్నారు. తత్వజ్ఞానాన్ని సామా న్యులకు అర్థమయ్యేలా సంగీతం, సాహిత్యంతో అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశా డని వివరించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారథి, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్ అహ్మద్ జానీ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదలకు వైద్యం దూరం



రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేస్తుందని వైయస్సార్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిమటా బాలాజీ ఆరోపించారు. శనివారం రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ నాయకత్వంలో రేపల్లె పట్టణ 27వ వార్డులో సేవ్ మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పదం చేసి పేదలకు వైద్యాన్ని దూరం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు,27 వార్డు ఇంచార్జ్ గౌస్, రేపల్లె నియోజకవర్గం మహిళా విభాగం కన్వీనర్ వీసం నాగలక్ష్మి, రేపల్లె పట్టణ మహిళా విభాగం కన్వీనర్ బండ్రెడ్డి ఉమారాణి, వాణి, కవిత, అబ్దుల్ ఖుద్దుస్, ఖాదర్ బాషా, గౌస్ ఖాన్, ఖాజా, వైయస్సార్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు, రామ కృష్ణ, గోపి, శివ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించబడతాయని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మానం మురళీ మోహన్ దాస్ తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగపర్చుకో వాలని వారు కోరారు. కార్యక్రమానికి ముందు గా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమానికి నియోజక వర్గంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు.

### నాగులపాడు తెలుగు యువత ఆధ్వర్యంలో దీక్షపరులకు అన్నదానం...

పట్టణంలోని భవాని సెంటర్ నందు గల వెయ్యి స్తంభాల ఆలయంలో నాగులపాడు తెలుగు యువత ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం మాలా దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పెంట్యాల రామాంజనేయులు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.



## యువైపిఫ్ సేవలు అభినందనీయం

బాపట్ల, మేజర్‌న్యూస్: యువైపిఫ్ సఖినేటిపల్లి వారి చారిటీ క్యాంపులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా మరియు ప్రకాశం జిల్లాలోని సుమారు 500 మంది కుష్టి వ్యాధిగ్రస్తులకు 500 మంది వితంతువులకు మరియు వృద్ధులకు సెల్ఫ్ కేర్ మెడికల్ కిట్లను నూతన వస్త్రములను బాపట్ల జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ గారైన డాక్టర్ షేక్ మహమ్మద్ సాదిక్ గారు మరియు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ 2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారైన జి ఏసు రత్నం గారు యువైపీఎఫ్ జనరల్ సెక్రెటరీ గారైన సంజీవ రావు గారి చేతుల మీదుగా పంపిణీ చేసి ఉన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ గారు మాట్లాడుతూ యువైపిఎఫ్ సమస్త వారు ఆంధ్రప్రదేశ్లోని కుష్టి వ్యాధిగ్రస్తులకు చేయుచున్న చారిటీ క్యాంప్స్ ను అభినందించి నారు. సమాజంలోని కుష్టి వ్యాధిగ్రస్తులకు సహాయం చేయటం మంచి కార్యక్రమం అని తెలిపి ఉన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మరియు బేతనీ కాలనీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గారు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి: వైసిపి

బాపట్ల, మేజర్‌న్యూస్: పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలను నిర్మాణం చెయ్యాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 12 వ తారీఖున డా. బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర నుండి, తాసిల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని బాపట్ల వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పట్టణంలో రథం బజార్ వైయస్సార్సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి పి పి పద్ధతిలో మెడికల్ కళాశాల నిర్మిస్తే పేదవారికి విద్య అందని ద్రాక్షాల దూరమవుతుందని కూటమి ప్రభుత్వం ఇది గమనించాలని కోరారు. కార్యక్రమానికి సంబంధించినటువంటి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, మల్యాద్రి వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

# భక్తకనకదాసు జీవితచరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి

సూర్య ప్రతినిధి బాపట్ల




భక్త కనకదాసు చరిత్రను స్ఫూర్తిగాతీసుకొని బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు.శనివారం, జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా అధికారులకు, కురుప సంఘ సభ్యులకు, ప్రజలకు భక్త కనకదాసు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కనకదాసు జయంతిని గొప్పగా నిర్వహించుకుంటారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనకదాసు జయంతిని అన్ని జిల్లాలలో నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఈ మహానుభావుని యొక్క జీవిత చరిత్రను మనందరం తెలుసుకోగలుగుతున్నామని అన్నారు. కనకదాసు శ్రీకృష్ణునికి గొప్ప భక్తుడని ఆయన అన్నారు. కన్నడ సాహిత్యంను పురాతన, మధ్య, ఆధునిక సాహిత్యం గా మూడు భాగాలుగా విడదీశారని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, కనకదాసు 1509వ సంవత్సరం నవంబర్ 6వ తేదీన కర్ణాటక రాష్ట్రంలో జన్మించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వైద్య శాఖ అధికారి విజయమ్మ, పంచాయతీ అధికారి ప్రభాకర్, పిడి డ్రామా విజయలక్ష్మి, కురుప సంఘ సెక్రటరీ మర్రి నాగ శేషు, కురుప సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని టిడిపి ప్రముఖులు సంగిశెట్టి వెంకటరత్నం కుమారుడు శ్రీనాథ్, అవంతికల వివాహ వేడుకల్లో శుక్రవారం రాత్రి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులు శ్రీనాథ్ అవంతికలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల టిడిపి బిజెపి, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## పాముకాటుకు మృతి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మండల పరిధిలోని ఇమ్మడిచెరువుకి చెందిన టీడీపీ కార్యకర్త వేశపోగు గత 5నెలలు క్రితం పాము కాటుకి ప్రమాదవశాత్తు మరణించటం జరిగింది. స్థానిక నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే డా.ఉగ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబ సభ్యులు వేశపోగు రిబ్కాకి రూ.5లక్షల చెక్‌ను మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, మండలంలోని నాయకులు అందరూ శనివారం స్వగ్రామం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు ముక్కు నారాయణ రెడ్డి, దేవిడ్, జార్జి, సాగర్, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చిరువ్యాపారి






కనిగిరి, మేజర్‌న్యూస్: రూపాయి దొరికితే తనదిగా భావించి మోసం చేసే ఈరోజుల్లో 7లక్షల బంగారు వస్తువులు, రూ.50 వేలు నగదు తనది కానిది తనకు వద్దంటూ పరుల సొమ్ము పాముగా భావించి నిజాయితీతో రోజు వారి చిరు వ్యాపారి షేక్ గౌస్ బాషా పోలీసులకు అప్పగించి సమాజంలో ఆదర్శంగా నిలిచారు. పట్టణంలోని పాత కూచిపూడిపల్లికి చెందిన బేతంశెట్టి మల్లయ్య అనే వ్యక్తి కనిగిరి టౌన్ ఐస్ పార్లర్ సెంటర్లో పండ్లు కొనుగోలు చేస్తూ తన హ్యాండ్ బ్యాగ్‌ను అక్కడే మర్చిపోయి వెళ్లిపోయారు. పండ్ల వ్యాపారి షేక్ గౌస్ బాషా ఆ బ్యాగును పరిశీలించగా అందులో సుమారు రూ.7 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, రూ.50వేలు నగదు ఉన్నట్లు గమనించారు. తక్షణమే షేక్ గౌస్ బాషా నిజాయితీగా ఆ బ్యాగును కనిగిరి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం, పోలీసు అధికారులు ఆ బ్యాగు యజమాని మల్లయ్యను గుర్తించి, ఆ వస్తువులను ఆయనకు అందజేశారు .మంచి మనసుతో తన వద్ద ఉన్న బ్యాగును పోలీస్ స్టేషన్‌కు అప్పగించినందుకు కృతజ్ఞతా సూచకంగా, కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరాములు షేక్ గౌస్ బాషాను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## వివాహ వేడుకలో మాల జేఏసీ నాయకులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల గ్రామానికి చెందిన కూడలి కొండయ్య దిబ్బమ్మ కుమారుడు కూడలి రోశయ్య దివ్యల వివాహ వేడుకల్లో కనిగిరి మాల జేఏసీ నాయకులు కోటికల బాలబాదుర్ల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉసైల కొండయ్య, కూడలి మధు, బొగ్గరపు నారాయణ, గురు స్వామి, సాదు రమణయ్య, కూడలి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## పప్పు శనగలో విత్తన శుద్ధి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో కురిసిన అధిక వర్షాలకు భూమిలో అధిక తేమ వలన విత్తిన శెనగ విత్తనాలు బూజు పట్టి, విత్తనాలు కుళ్ళిపోయి మొలక శాతం తగ్గుతుంది. కాబట్టి రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి పద్ధతులు పాటించాలన్నారు. తర్లుపాడు రైతు సేవకేంద్రంలో రైతులకు శెనగ విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తర్లుపాడు గ్రామనాయకులు ఈర్ల వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు, గోను వెంకటేశ్వర్లు, గౌతగట్ల సుబ్బయ్య, దొడ్డ సుబ్బారెడ్డి, గోను వెంకట సుబ్బయ్య, రైతులు పాల్గొన్నారు.




## వైసీపీ కోటి సంతకాల సేకరణలో నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ వైసీపీ అధిష్ఠానం పిలుపుమేరకు శనివారం మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో మండల వైసిపి నాయకులు మన్నేపల్లి పెద్దన్న(ఎంపిటిసి) అధ్వర్యంలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు అందజేసి కూటమి ప్రభుత్వం పేదవిద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేయడానికి మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రతిఒక్కరు ఖండించాలని అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించి గత వైసిపి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలకు పేర్లుమార్చి అమలుచేస్తున్నారని ప్రజలకు ఉపయోగపడే పరిపాలన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి పెద్దన్న, సంగిశెట్టి వాసు, బోయిన కొండయ్య, పి.నామాలరెడ్డి, తోట రమేష్, మాల్యాద్రి, బాషా, పెద్దన్న, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్యలక్ష్మి మృతిపట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కారంచేడుకు చెందిన విద్యార్థిని యార్లగడ్డ రాజ్యలక్ష్మి అమెరికాలో ఉన్నత విద్య అభ్యసిస్తూ అనారోగ్యానికి గురై మరణించిన ఘటనపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. చిన్న వయస్సులోనే మృత్యువు ఆమెను కబళించడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే, వారికి ధైర్యం చెప్పి, అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి ఆమె పార్థివ దేహాన్ని తీసు కొని వచ్చేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాల్లో చదువుకుంటూ ఇలాంటి దుర్ఘటనలు జరగడం కుటుంబాలకు గొప్ప విషాదమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. రాజ్యలక్ష్మికి నివాళులు అర్పిస్తూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం కొనికి గ్రామ పరిధిలో ఉన్న పొలాల సమీపంలోని వాగు వద్ద గుర్తు తెలియని మృతదేహం కనుగొనబడినది. మృతదేహం బాగా చివికిపోయి, చర్మం చాల చోట్ల కుల్లుట వలన ఊడి పోయి గుర్తుపట్టలేని స్థితిలో వున్నది. మృతదేహం బాగా చివికిపోవడం వలన, అది స్త్రీ లేదా పురుషుడా అనేది తెలియకుండా వున్నది. అలాగే మృతదేహం యొక్క వయసు కూడా అంచనా వేయడానికి వీలులేకుండా వున్నది. ఇటీవలి భారి వర్షాలు, తుఫానులు వలన వరద నీరు ఉధృతంగా ప్రవహించినందున ఆ మృతదేహం నీటి ఉధృతికి కొట్టుకొని వచ్చి ఉండవచ్చు. కొనికి గ్రామ రెవె న్యూ అధికారి రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ శిక్షణ



వేటపాలెం, మేజర్‌న్యూస్ : చీరాలలోని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నవంబర్ 10వ తేదీ నుండి ఆరు రోజులపాటు అటల్ ఆన్‌లైన్ అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, ప్రతినిధి శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీశ్ బాబు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం అఖిల భారత సాంకేతిక విద్యా మండలి పరిధిలోని ప్రశిక్షణ, అభ్యాస అకాడమీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రకటన పత్రాన్ని శనివారం విడుదల చేసినట్లు చెప్పారు.ఆరు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో సైబర్ భద్రతా విశ్లేషణ, పరిశోధనా ధోరణులు, విధానాలు, పాలసీలు మరియు సవాళ్లు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందని వివరించారు. దేశంలోని ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థలు, సాంకేతిక విశ్వవిద్యాలయాలు మరియు పరిశ్రమల నిపుణులు పాల్గొని అధ్యాపకులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమానికి కంప్యూటర్ శాస్త్రం, ఇంటర్నెట్ వస్తువులు విభాగాలాధ్యక్షులు డాక్టర్ ఇంద్రనీల్, డాక్టర్ బి.వి. ప్రవీణ్ కుమార్ సమన్వయ కర్తలుగా వ్యవహరించను న్నారు. కార్యక్రమంలో ఏ. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఇంద్ర భూపాల్‌రెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పి.రాళ్లపల్లికి చెందిన నన్నసాని రత్నమ్మకు రూ.25వేలు సియం రిలీఫ్ ఫండ్ చెక్కును శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నర్సింహా రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం రైతు అక్కి శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు మోటాటి సుబ్బారెడ్డి, బత్తుల తిరుపతి రెడ్డి, సంపతీ రాజ గోపాల్, ముక్కు నారాయణ రెడ్డి, బూత్ ఇంచార్జి కొప్పుల గురవయ్య, డీలర్ మీరావలి, నాయకులు పాల్గొన్నారు.


జనం మెచ్చిన నేత... జనం కోసం తపించే నేత....
అద్దంకి ప్రజలు మెచ్చిన నాయకుడు,
మన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
కొరిశపాడు మండలం తెలుగుదేశం పార్టీ
నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


Happy Birthday
PEOPLE'S LEADER
అద్దంకి నియోజకవర్గ ప్రజల ఆరాధ్య దైవం మా యండ్ & డైనమిక్ లీడర్
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
PSR CONSTRUCTIONS

# ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి

- పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం
- ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యం
- రమేష్ హాస్పిటల్ ఎండి పోతిన రమేష్





ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇంకొల్లులో నూతనంగా నిర్మించిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌ను శనివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి ఆస్పత్రి యాజమాన్యం పూర్ణకుంభంతో వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆస్పత్రిలో పలు విభాగాలను ఎండి రమేష్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఇంకొల్లులో హాస్పటల్ బ్రాంచ్‌ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. గత అనేక దశాబ్దాలుగా ఆస్టర్ రమేష్ హాస్పటల్ సామాన్య ప్రజలకు సైతం కార్పొరేట్ సేవలందిస్తూ మనలను పొందినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సేవలు విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిఎస్ఆర్ ఫండ్ కింద ఈ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాలలను ఆధునికరణ అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పోతిన రమేష్ బాబు మాట్లాడుతూ 'ఇంకొల్లు పరిసరాల్లో క్వాలిటీ మెడికల్ సర్వీసులు అవసరమని చాలా కాలంగా ప్రజలు కోరుకుంటున్నారు. ఆ అవసరాన్ని తీర్చేందుకు ఆధునిక పరికరాలు, అత్యవసర సేవలు, నిపుణుల వైద్య సేవలతో హాస్పిటల్‌ను విస్తరించాం. గ్రామీణ ప్రాంత ప్రజలకు సరసమైన ఖర్చుతో అత్యుత్తమ చికిత్స అందించడం మా లక్ష్యం' అని తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సూచనలు మేరకు సిఎస్ఆర్ ఫండ్ కింద ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమం లో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, నాయకులు నాయుడు హనుమంతరావు, కర్రి శ్రీనివాసరావు, బోడెంపూడి సుబ్బారావు, సాంబయ్య, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం మమత, కార్తీక్, భరత్,వైద్య బృందం పాల్గొన్నారు.

# ఏలూరి ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన







పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో శనివారం ఏలూరి క్యాంపు కార్యాలయం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లక్ష మందికి కంటి చూపు లక్ష్యంగా ఏలూరు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్ లిమిటెడ్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి ఏంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా మహిళలకు, పురుషులకు వేరువేరుగా బీపీ షుగర్ రక్తపరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి వైద్య పరీక్షలు చేశారు. మొత్తం 300 మంది హాజరు కాగా 120 మందికి శస్త్ర చికిత్సలకు వైద్యులు రిఫర్ చేశారు. శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యుల బృందం పాల్గొని గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అధికారం ఎన్నికలతో సంబంధం లేకుండా గత 14 ఏళ్లుగా నిరాటంకంగా ఒక యజ్ఞంలా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ఉపయోగలకు సేవ చేయాలనే లక్ష్యంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పేదలకు కంటి వైద్యం అందించి కోట్లాది రూపాయలను ఆదా చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎలాంటి విభేదాలు లేకుండా సమ ప్రాధాన్యతనిస్తూ వైద్యం అందిస్తున్నట్లుచెప్పారు. వేలాది కుటుంబాలలో వెలుగులు నింపామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శంకర్ కంటి ఆసుపత్రి సేవలు అమోఘం అన్నారు. గతంలో రోజుకి 150 మందికి మాత్రమే శస్త్ర చికిత్సలు నిర్వహించేవారని తాజాగా శంకర్ కంటి ఆసుపత్రిలో నూతన బ్లాకు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించేందుకు 300 మందికి ఆపరేషన్లు చేసేలా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, సీనియర్ నాయకులు ఆదినారాయణ రంగయ్య తాటి నాగేశ్వరరావు తిరుమల శెట్టి శ్రీహరి, శంషుద్దీన్, జనార్ధన్, రజాక్ ఫారుక్, సీతయ్య, తారక రామారావు, సాంబయ్య, సురేష్, బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 12వ స్నాతకోత్సవం




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో విలక్షణ సాంకేతిక విద్యా కేంద్రంగా వినుతికెక్కిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా డా. కె. మధుమూర్తి చైర్మన్, APSCHE (ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) విచ్చేసారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ & రీసెర్చ్ బ్లాక్ భవనం లో 250 కి పైగా ఆధునిక కంప్యూటర్స్ తో నిర్మించిన అత్యాధునిక ప్రయోగశాలను డా. కె. మధుమూర్తి, ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. రమాదేవి మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలసాధించిన పురోగతిని వివరించారు. అంతేకాకుండా కళాశాల ప్రగతికి అంకిత భావం తో కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి, ప్రోత్సహిస్తున్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యానికి, స్నాతకోత్సవాన్ని విజయవంతం చెయ్యటానికి పాటుపడిన కార్యక్రమ కోఆర్డినేటర్ డా. నజీర్ షేక్ వివిధ విభాగాల నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు.బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీ ముప్పలనేని శ్రీనివాస రావుగారు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల జాతీయ, అంతర్జాతీయస్థాయి ప్రమాణాలను సాధించేందుకు కృషి చేస్తూ, ఉన్నత మైన నాణ్యతా ప్రమాణాలతో సాంకేతిక విద్యను అందిస్తోందని అన్నారు.విద్యా ప్రదాత, కీర్తి శేషులు ముప్పలనేని శేషగిరిరావు మహెూన్నతమైన సేవలను గుర్తు చేసుకున్నారు.సాంకేతిక రంగంలో రాణించాలి అంటే సృజనాత్మక శక్తి తో ముందుకు సాగి, ఆధునిక విజ్ఞానంపై మంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్నిటికంటే మించి విద్యార్థులలో కొత్త వాటిని నేర్చుకోవాలనే తపన, నిరంతర పరిశ్రమ ఉన్నప్పుడే ఆయా రంగాలలో అనుకున్న ప్రగతిని తప్పక సాధించగలుగుతారని అన్నారు. విద్యాసముపార్జన లో విశేష ప్రతిభను చూపించినటువంటి డాక్టర్ కృష్ణమూర్తి మెమోరియల్ గోల్డ్ మెడల్ ను సి. ఎస్. ఇ విద్యార్థిని కుమారి సి. హెచ్. పుణ్యవతి కి , సిల్వర్ మెడల్ అవార్డు ను ఇ. ఇ. ఇ విద్యార్థిని కె. లలితా సత్య మల్లిక కు బ్రోంజ్ మెడల్ అవార్డును మెకానికల్ విద్యార్థి ఎన్. రామ్ కుమార్ కు అందజేశారు.ఈ వేడుకలలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కారుమంచి వెంకట్రావు ,వైస్ ప్రెసిడెంట్ పారేపల్లి చంద్రశేఖర్ ,జాయింట్ సెక్రటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి, ట్రెజరర్ కోటా వీరబ్రహ్మయ్య ఈ కార్యక్రమం లో పాల్గొని డిగ్రీ పట్టాలను పొందిన విద్యార్థినీ విద్యార్థులకు తమ శుభాకాంక్షలను తెలియచేశారు.ఈ కార్యక్రమాన్ని సుసంపన్నం చేయటానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం

- స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి
- రూ.80 లక్షల సిసి రోడ్లకు శంకుస్థాపన ప్రారంభోత్సవం
- చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- మహాప్రస్థానంలో కైలాసనాధుని విగ్రహ ప్రతిష్ట
- గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



కారంచేడు, మేజర్‌న్యూస్: మండలం కుంకలమర్రు గ్రామంలో పలు అభివృద్ధి పనులను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం ప్రారంభించారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రూ. 80 లక్షల వ్యయంతో సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి గ్రామస్తులు బాణాసంచా కాలుస్తూ, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ ప్రవేశద్వారం వద్ద ఉన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం అభిషేకం చేయించారు. గ్రామ శివారులో నిర్మితమవుతున్న మహాప్రస్థానం వద్ద కైలాసనాధుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రోడ్లు, నీటి వసతులు,



విద్యుత్, శానిటేషన్ తదితర విభాగాల్లో కుంకలమర్రును అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తామని చెప్పారు.ప్రజలతో సమిష్టిగా గ్రామాభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి, కాసిం,మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు బంగారు బాబు, శేషయ్య, రాఘవయ్య, మణికంఠ, శ్రీనివాసరావు, శోభన్ ,తదితరులు పాల్గొన్నారు..

## వరద బాధితులకు సీఎం సాయం



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లరెడ్డిపాలెం పంచాయతీ పరిధి కటారిపాలెం ఎస్టీ కాలనీలోని వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో ప్రతి బాధిత కుటుంబానికి రూ. 3,000 చొప్పున నష్టపరిహారం అందజేశారు.ఈ కార్యక్రమంలో చల్లరెడ్డిపాలెం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కే.పూర్ణ, విఆర్ఓ రఫీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్యవిద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి: సిపిఎం



రేపల్లె, మేజర్‌న్యూస్: వైద్యవిద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని మెడికల్ కాలేజీలా ప్రైవేటీకరణ విరమించుకోవాలని సిపిఎం పార్టీ రేపల్లె పట్టణ కార్యదర్శి సి హెచ్.మణిలాల్,జై భీమ్ పార్టీ ఇంచార్జ్ దోవా.రమేష్ రాంజీ,సిపిఐ (ఎంఎల్) నాయకులు ఎం.శోభారాణి,కాంగ్రెస్ పార్టీ రేపల్లె నాయకులు కొప్పనాతి.నాగబాబు, సిపిఐ పార్టీ నాయకులు కనీగంటి. రమేష్ లు డిమాండ్ చేశారు. శనివారం తాలూకా ఎదురు అంబేద్కర్ బొమ్మ వద్ద మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలల పరిరక్షణ కమిటీగా సిపిఎం,సిపిఐ,జై భీమ్, సిపిఐ(ఎంఎల్), కాంగ్రెస్ పార్టీలుగా నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడానికి నిరసిస్తూ అనేక చోట్ల రాజకీయాలకు అతీతంగా ప్రజలు మధ్యతరగతి మేధావులు అనేక వేదికలుగా ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోవాలని నిరసన తెలుపుతున్నారు అయినా రాష్ట్రప్రభుత్వం స్పందించకుండా అర్థంలేని వాదనలు,అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రైవేటీకరణ పేరుతో ముందుకు వెళుతున్నారు,రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తే వైద్యం వ్యాపారంగా మారి సామాన్య పేదలు వైద్యం అందక ప్రాణాలు కోల్పోవల్సిన పరిస్థితి వస్తుందని విమర్శించారు. పేదలకు ప్రభుత్వరంగంలో వైద్యం అందించాలనే లక్ష్యంతో గతప్రభుత్వం నిర్మాణాలు ప్రారంభించిన 17వైద్య కళాశాలలో పులివెందుల, మార్కాపురం, ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలా పురం, పాలకొల్లు,బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం 10 కాలేజీలు ప్రభుత్వం నిర్వహణలో కాకుండా పిపిపి పద్ధతి ద్వారా ప్రైవేటుసంస్థలకు అప్పగించటం కూటమి ప్రభుత్వం అసమర్థ పాలనకు నిదర్శనం సామాన్య ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి ఉంచాలి అంటే ప్రభుత్వరంగంలో కొనసాగాలి నిధులు లేకపోతే రాష్ట్రంలో కార్పొరేట్ వ్యాపారవేత్తలకు లక్షల రూపాయలు రాయితీలు ఎలా ఇస్తున్నారు అని ప్రశ్నించారు.డేటా సెంటర్ కు 22 వేల కోట్ల రూపాయలు వివిధ రూపాల్లో రాయితీలు ఎలా ఇచ్చారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే నేరుగా సామాజిక,ఆర్థిక రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల పరిరక్షణ కమిటీగా వివిధ పార్టీల నేతలు వై.కిషోర్,కె.ఆశీర్వాదం, బాబురావు, కే.శ్రీను, కె.వాసు,ఏం.ఈశ్వరరావు, డి.అగస్టీన్, కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రత అవేర్నెస్ ప్రోగ్రాం

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ నందు శనివారం రహదారి భద్రతకు సంబంధించి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, అతివేగంతో డ్రైవింగ్ చేయకూడదని, మద్యం తాగి వాహనాలు నడపకూడదు అని ప్రజలకు సూచించడం జరిగింది.. పైవాటి వలనే ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా యని, ప్రతి ఒక్కరూ గమనించి బయటకు వచ్చి వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## కటౌట్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని నల్లమోతు వారి పాలెం లో ఓ యువకుడు ఏకంగా బాపట్ల జిల్లా కలెక్టర్ ఫోటోతో ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. సహజంగా రాజకీ య నాయకులకు సినిమా హీరోలకు ఫాన్స్ కట్అవుట్‌లు కడుతుం టారు, బట్ ఫర్ చేంజ్ బాపట్ల జిల్లాలో కలెక్టర్ ఫోటోతో ఫ్లెక్స్ ఏర్పాటు చేయడం కలెక్టర్ ఏ రేంజిలో జిల్లాను అభివృద్ధి చేస్తున్నారో అర్థమవుతుంది.

## దిండి సముద్రతీరంలో 25 గోమాతలు మృతి





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మూగజీవాలైన(ఆవులు) అగస్మతంగా మృతి చెందిన సంఘటన మండలంలోని దిండి పంచాయితీ పరిశావారి పాలెం సముద్ర తీరాన శనివారం జరిగింది. వివరాలలోకి వెళ్తే దిండి పంచా యితీ పరిశావారిపాలెం సముద్రపు ఒడ్డున సుమారు 25 ఆవులు మృతి చెంది అక్కడక్కడ పడి ఉన్నాయి. విషయం తెలుసుకున్న ఆవుల యజమా నులు అక్కడకు చేరుకుని మృతి చెందిన ఆవులను అక్కడే ఖననం చేశారు. అయితే ఆవులు మృతి చెందిన విషయం తెలుసుకున్న నిజాంపట్నం గోకర్ణ మఠం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు మోపిదేవి శ్రీనివాసరావు శివ క్షేత్ర ఆంధ్ర గోపరివార్ జేఏసీ నాయకులు తోట సురేష్, ఆర్ఎస్ఎస్ వీహెచ్ గో సేవ గో పరిరక్షణ గోపి, శివన్నారాయణ, చీరాల గో పరిరక్షణ సమితి సభ్యులు గుమ్మ బాలాజీ దిండి బీచ్ ప్రాంతాన్ని సందర్శించి ఆవులు మృతి చెందిన వివరాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. మరియు వెంటనే జిల్లా పశు వైద్య అధికారులకు సమాచారం ఇచ్చారు. కూచినపూడి వైద్య అధికారి హేమ ప్రియ వచ్చి మృతి చెందిన ఆవులను పరిశీలించి. శాంపిల్ సేకరించారు. వాటిని పోస్టుమార్టం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాతలు ఎలా మృతి చెందాయి నిజ నిర్ధారణ తెలిసి మరలా ఇలాంటి సంఘటనలు పునర్వతం కాకుండా చూడాలని ఈ విషయం జిల్లా కలెక్టర్లకు దృష్టికి తీసుకెళ్తామని వారన్నారు.



## పర్యాటకుల కోసం గస్తీ ఏర్పాటు

బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక సముద్రతీరంలో పర్యాటకులు పౌర్ణ మి పుణ్య స్నానాలు ఆచరించేటప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా శనివారం మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో పడవల గస్తీ ఏర్పా టు చేశారు.గస్తీ పనితీరును స్వయంగా పర్యవేక్షిస్తున్న మత్స్యశాఖ ఏడి సైదా నాయక్, ఎఫ్.డి.ఓ రవీంద్ర, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.



## టవర్ ఎక్కి నిరసన తెలిపిన వ్యక్తిని నచ్చజెప్పి కిందకు దించిన పోలీసులు

బల్లికురవ, మేజర్‌న్యూస్: సమస్య పరిష్కారం కోసం వినూత్న రీతిలో వంగూరి రాజేష్ నిరసన తెలిపాడు. వివరాలలోకి వెళితే మండలంలోని మల్లయపాలెం గ్రామానికి చెందిన వంగూరి రాజేష్ గ్రానైట్ క్వారీలలో రోజువారి కూలిగా పనిచేస్తుంటాడు. గనులలో పనిచేసే కట్టర్ మేస్త్రీల పరిధిలో రోజువారి వేతనంతో పనులకు వెళుతుంటాడు. తరచూ క్వారీలు మారుతూ పనులకు వెళు తుంటాడు.ఈ క్రమంలో ఇటీవల రాజేష్‌ను ఎవరు పనిలోకి తీసుకోకపోవడంతో మనస్తాపం చెంది శనివారం మద్యం సేవించి గ్రామంలోని ఎయిర్టెల్ సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరింపులకు దిగాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ వై.నాగరాజు సిబ్బందితో మల్లాయ పాలెం వెళ్లి రాజేష్‌తో మాట్లాడి అతనికి పని హామీ కల్పిస్తా మని కిందకు దించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు. రాజేష్‌ని ఏ విధమైన అఘాయి త్యానికి పాల్పడకుండా కాపాడిన ఎస్సై నాగరాజుకు, పోలీసు సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## డాక్టర్ అనగాని మంజుల పుట్టినరోజు సందర్భంగా విరాళం



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరి ప్రముఖ వైద్య నిపుణులు లు డాక్టర్ అనగాని మంజుల జన్మదినాని పురస్కరిం చుకొని శనివారం పట్టణం లోని అయ్యప్ప స్వామి వారి ఆలయంలో అనగాని శివప్ర సాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో జరుగుతున్న అన్నదానానికి డాక్టర్ మంజుల పుట్టిన రోజు సందర్భంగా విరాళం అందచేశారు.

## ఏసిపి కిరణ్‌కుమార్, సుందరచార్య జన్మదిన వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిలో ఏసీపీ కిరణ్ కుమార్, డా తిరుమల సుందరచార్య జన్మదిన వేడుకలను ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం శనివారం ఘనంగా నిర్వహించింది. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జాతిరత్నం బ్రహ్మశ్రీ డాక్టర్ తిరుమలసుందరాచార్య, వారి తనయుడు కమ్మరపల్లె కిరణ్ కుమార్ (తండ్రి కొడుకుల)జన్మదిన సందర్భంగా అద్దంకిలోని చైతన్య బదిరుల మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతా రామాంజనే యులు బాణాసంచాలు పేల్చి కేక్ కట్ చేసి, రొట్టెలు, పండ్లు, బిస్కెట్స్, పంపిణీ చేశారు. స్థానిక ఫుట్ పాత్ మీద ఉన్న యాచకులకు పంపిణీ చేయ డమైనది. ఈ సందర్భంగా జిల్లా సంఘం తర పున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసచారి మాట్లాడుతూ కిరణ్ కుమార్ హైదరాబాదు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా. ఎన్నో అవార్డులు స్వీకరించి ఉత్తమ అధికారిగా పేరు పొందారన్నారు. వారి తండ్రి డా.తిరుమలచారి ప్రభుత్వ డాక్టర్ గా ఎన్నో సేవలు అందించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ లో అడిషనల్ డైరెక్టర్గా రిటైర్డ్ అయి. బడుగు బలహీనవర్గాలకి ఇంకా వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తో పాటు బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు బొగ్గవర వెంకటేశ్వర్లు, అద్దంకి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పొన్నపల్లి బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఏలూరి వీర బ్రహ్మచారి. టీడీపీ పార్టీ టౌన్ నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు.టీడీపీ పార్టీ బీసీసెల్ నాయకులు చెన్నుపల్లి కోటిలింగాచారి ఉద్యోగ సంఘ నా యకులు చోడావెంకట సుబ్బారావు. సర్వేయర్ ప్రసాదు. అడ్వకేట్ మరియు నోటరీ బహు నాదం నాగాచారి.పదిరి నాగులు. సంగీయులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద భీమా చెక్కులు అందచేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటూ భరోసానిస్తుందని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఒక్కొక్కరికి రూ.5 లక్షల రూపాయలు అందచేస్తుందన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో టీడీపీ కార్య కర్తలైన ఓబురాయి సురేష్, అనుమల శ్రీనివా సులు సగినాల విజయ్ కుమార్‌లు రోడ్డు ప్రమా దంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షల రూపాయల చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్, యూనిట్ ఇన్చార్జ్ బోయిలపల్లి కిషోర్, ఖాతా రామచంద్రారెడ్డి, బలగాని నరసిం హులు, నంద్యాల ఈశ్వరయ్య, సర్పంచులు కర్నాటి రామసుబ్బారెడ్డి, ఆవుల రాజగోపాల్, దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శాలివాహన కుమ్మరుల కార్తీకవన భోజనాలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శాలివాహన కుమ్మరుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆవరణలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల శాలివాహన కుమ్మర సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని శాలివాహన కుమ్మరుల ఆర్థిక సంక్షేమం అభివృద్ధి కోసం తీసుకోవలసిన అంశాలపై చర్చించడం అదేవిధంగా ప్రతిసంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా అదేవిధంగా ఆదివారం రోజుల్లో దేవస్థానం ఆవరణలో అన్నదాన కార్యక్రమం గురించి చర్చించడం జరుగుతుందన్నారు. మండలంలో శాలివాహన కుమ్మర సోదరులు కుటుంబసభ్యులు ప్రతిఒక్కరు పాల్గొని కార్తీకవన భోజన మహోత్సవం విజయవంతం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు.


అద్దంకి ప్రజలు మెచ్చిన నాయకుడు,
మన రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
సంతమాగులూరు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్
జన్మదిన శుభాకాంక్షలు
Shop No-1 కోటపాటి శివశంకర్
Shop No-2 చింతా గోవిందరావు జనరల్ సెక్రటరీ
Shop No-3 కంచేటి భాస్కరరావు
Shop No-4 గంగినేని శ్రీనివాసరావు
Shop No-5 అద్దంకి వెంకటేశ్వర్లు
Shop No-6 కుంచాల దేశయ్య
Shop No-7 తోట కోటేశ్వరమ్మ
Shop No-8 షేక్ అల్లాబక్షు
Shop No-9 కాకుమాను కిరణ్‌కుమార్
Shop No-10 అన్నారం సుభాని
Shop No-11 జూటూరి ఆదినారాయణ, ప్రెసిడెంట్
Shop No-12 మక్కెన వెంకటేశ్వర్లు
Shop No-13 తన్నీరు రవిచంద్
Shop No-14 రాజుపాలెపు పుల్లయ్య
Shop No-15 వయ్యకంటి మీరాబాబు
Shop No-16 చెన్నుపల్లి మీరుస్వా
Shop No-17 అల్లా ఏడుకొండలు
Shop No-18 రావుపల్లి కోటి
Shop No-19 షేక్ సుభాని
Shop No-20 చిమటా అప్పయ్య
Shop No-21 బొల్లినేని రామ్మోహన్‌రావు
Shop No-22 కంకి మాణిక్యరావు
Shop No-23 మార్గపాటి అలేఖ్య
Shop No-24 వల్లెపు బాలప్రసాదు
Shop No-25 రావి బాబు
Shop No-26 ఏలూరి పుల్లారావు
Shop No-27 పసుపులేటి కోటేశ్వరరావు
Shop No-28 గుంజి రామరాజు
Shop No-29 షేక్ సుభాని
Shop No-30 తేళ్లప్రోలు నాగేశ్వరరావు
Shop No-31 అనంతవరపు శ్యాంబాబు, వైస్ ప్రెసిడెంట్
Shop No-32 గన్నవరపు కోటేశ్వరరావు
Shop No-33 కె.వి.రెడ్డి
Shop No-34 దేవసాని పద్మావతి
Shop No-35 కొమ్ము సురేష్‌కుమార్
Shop No-36 గంగినేని సుధాకర్
Shop No-37 పావులూరి విజయరెడ్డి
Shop No-38 పత్తిపాటి వీరయ్య
Shop No-39 వంగర శ్రీనివాసు
Shop No-40 ఎస్‌కె బుజ్జి
Shop No-41 అల్లా వెంకటేశ్వర్లు
Shop No-42 కటారి సుకనయ్య
Shop No-43 పత్తిపాటి చినకోటయ్య

# 10న బాపట్ల జిల్లాకు కేంద్ర బృందం రాక

సూర్యప్రతినిధి, బాపట్ల

ఈనెల 10 న సోమవారం బాపట్ల జిల్లాలో కేంద్ర బృందం పర్యటించడం జరుగుతుందని అధికారులు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారుకేంద్ర బృందం పర్యటన కు సంబంధించి ఫొటో ఎగ్జిబిషన్, పంటల నష్టం వివరాలు వంటి అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గత నెలలో మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు, ఆర్ %డ% బి మరియు పంచాయతీ రాజ్ రోడ్లు , కాల్వర్టులు,డ్రెనేజి, కాల్వల నష్టాల అంచనా పై కేంద్ర బృందం బాపట్ల జిల్లాలో పర్యటించడం



జరుగుతుందనితెలిపారు.సోమవారం ముందుగా కేంద్ర బృందం జిల్లా కలెక్టరేట్ చేరుకొని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్ వద్ద వివిధ శాఖల ద్వారా జరిగిన నష్టం పై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఫీల్డ్ విజిట్ చేయడం జరుగుతుందన్నారు.శాఖల వారిగా జరిగిన నష్టం పై రిపోర్టును జాయింట్ కలెక్టర్కుఅందజేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జలవరుల శాఖకు సంబంధించి మూడు డివిజన్ల పరిధిలో ఎంత నష్టం జరిగిందని, దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలను జాయింట్ కలెక్టర్ అందజేయాలని,వ్యవసాయ, ఉద్యాన,ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్,గృహ నిర్మాణ సంస్థ, విద్యుత్ ఇతర శాఖలకు సంబంది ఎంత డమేజ్ జరిగింది దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలు జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు.



## రాష్ట్ర స్థాయి స్కిల్ కాంపిటీషన్‌కు ఎంపికైన విద్యార్థులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో నెల్లూరు సెయింట్ ఆన్స్ పాఠశాల నందు జరిగిన పీఎం స్కూల్స్‌కు సంబంధించిన స్కిల్ హెల్త్ కేర్ కాంపిటేషన్ నందు కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 4 గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసులు శనివారం తెలిపారు. ప్రథమ స్థానం పాకల వెంకట వరలక్ష్మి, ద్వితీయ స్థానం నాదెండ్ల గాయత్రి, తృతీయ స్థానం మాచవరం జస్మిత,నా లుగవ స్థానం బాపనపల్లి అమూల్య సాధించారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో నవంబర్ చివరి వారంలో హైదరాబాదులో పాల్గొన్నారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలేశ్వరరావు, విద్యార్థుల తల్లిద ండ్రులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



## తుపాను ప్రభావం చల్లారెడ్డిపాలెంలో నీటి తొలగింపు చర్యలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం గ్రామంలో తుఫాను కారణంగా కాలనీల్లో నిలిచిన నీటిని గ్రామ టిడిపి అధ్యక్షులు కీర్తి పూర్ణ ఆధ్వర్యంలో మోటార్ల సాయంతో బయటకు పంపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొన్నారు.తమ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు కీర్తి పూర్ణ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయం అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా అద్వానీ జన్మదిన వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు లాల్ కృష్ణ అద్వానీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ బీజేపీ పార్టీ విస్తరణలో దేశ వ్యాప్తంగా రథ యాత్ర నిర్వహించి సరికొత్త రాజకీయాలకు నాంది పలకడం జరిగింది. అంతే కాకుండా బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఆత్మనిర్భర భారత్ కార్యక్రమ గిద్దలూరు పట్టణ ఇంచార్జి బ్రహ్మానంద రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాచర్ల కాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, మాజీ ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, రామయ్య, వెంకటేశ్, కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపోలు గూడెం నందు శనివారం మొంథా తుఫాన్ బాధితులకి లైట్ ఫర్ బ్లైండ్, రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా 200 మంది చెంచు గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎరిక్షన్ బాబు




మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందన్నారు. వెనకబడిన చెంచు గిరిజనులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ షేక్ మాబు, మాజీ తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి, సంస్థ ప్రతినిధులు దాసరి స్వర్ణలత, సయ్యద్ నబి, తెలుగుదేశం నాయకులు వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, దేసు నాగేంద్రబాబు, షేక్ మంజూరు, రావికింది నరసింహారావు, అమ్మిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, గాలి తాతిరెడ్డి, వెంగళరెడ్డి, చంటి, మాజీ సర్పంచ్ రామకృష్ణ, శేఖర్, ఎలకపాటి చెంచయ్య, కటికల దానం, గిరిజన నాయకుడు భూమిని మంతన్న, కొండయ్య, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో ఈతకు దిగిన ఇంటర్ విద్యార్థి మృత్యువాత



ఇంకోల్లు, మేజర్‌న్యూస్: ఇంకోల్లు మండలం ఇడుపులపాడు చెరువులో ఈతకు దిగి జూనియర్ ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అల్లుము కున్నాయి. సరదాగా ఈత కొట్టేందుకు జూనియర్ ఇంటర్ విద్యార్థి బండారు సుమంత్ (16)యువకుడు చెరువులో ఈతకు దిగాడు.చెరువు లోతు కారణంగా నీటి అడుగున బురదలో ఇరుక్కుపోయి మృతి చెందాడు.ఎంత సేపటికి సుమంత్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రమణయ్య నేతృత్వంలో ఈతగాళ్లు, ఎన్టీఆర్ ఎఫ్ సిబ్బందిని గాలింపు చర్యలకు పంపించారు. కష్టపడి వారి వలలకు సుమంత్ మృతదేహం బయటకు తీశారు.పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## అంబేద్కర్ స్మృతివనంపై వైసిపి దిగజారుడు రాజకీయాలు

ఒంగలు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ స్మృతి వనాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాంలి లిరాజకీయ ప్రయోజనాల కోసం అంబేద్కర్ విగ్రహాలకి నిప్పు పెట్టించిన నీచ చరిత్ర వైసీపీ దిలి లిఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితుల సంక్షేమాన్ని గాలికొదిలేసింది జగన్ రెడ్డి కాదా? నాడు దళితులను చంపి డోర్ డెలివరీలు చేసినప్పుడు వైసీపీ నేతల నోళ్ళు ఏమయ్యాయి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిలి లిఅమరావతి, నవంబర్ అంబేద్కర్ స్మృతి వనంపై వైసీపీ రాజకీ య లబ్ధి కోసం విమర్శలు చేయడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. శనివారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ దళిత రాజధాని అమ రావతిలో అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటుకు నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దాన్ని నిర్వీర్యం చేశారు. నేడు విజయవాడలో ఉన్న అంబేద్కర్ స్మృతి వనానికి కూటమి ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పించి పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం స్మృతి వనం నిర్వహణ మున్సిపాలిటీకి అప్పగిస్తే మేము దాన్ని పర్యాటక రంగానికి అప్పగించి మరింత అభివృద్ధి చేస్తున్నాం. కానీ అంబేద్కర్ స్మృతి వనంపై వైసిపి దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన చర్య. అంబేద్కర్ స్మృతి వనం చూసి తమ గుండెలు పగిలాయని వైసీపీ నేతలు అంటున్నారు. వారి గుండెలు పగిలితే ఎ లా బ్రతికున్నారు.గత 5 ఏళ్ళ వైసీపీ పాలనంతా దళితులకు అడుగడుగునా అన్యాయాలు, అవ మానాలు కన్నీల్లే. వైసీపీ నేతలు ఇకనైనా చౌక బారు విమర్శలు మానుకోవాలని మంత్రి డా.డో లా శ్రీ బాల వీరాంజ నేయ స్వామి హితవు పలికారు.



## ఫేర మాన్ ఉచ్చులు వాడకంపై అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఫేర మాన్ ఉచ్చుల వాడకంపై రైతులకు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. పంటలలో మగరెక్కల పురుగుల వలన నష్టం వాటిల్లుతుందని వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ఆచార్య ఎన్జీరంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని పంట పొలాల్లో శనివారం ఫెరమాన్ ఉచ్చులు ఎలా ఉపయోగించాలో రైతులకు అవగాహన కల్పించారు. ఫెరమాన్ ఉచ్చులు ఎలా వాడాలి వాటి వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. ఈ ఉచ్చుల ద్వారా మగరెక్కల పురుగులను ఎలా నిర్వీర్యం చేస్తాయో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పి.భరత్, పి.అర్జున్, ఎస్కే బాజీ, అప్రమేయ, అనుపమ్ రాయ్, రైతులు పాల్గొన్నారు.

# ట్రావెల్స్ బస్సులలో విస్తృతంగా పోలీసులు తనిఖీలు

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రయాణికుల భద్రతకు ముఖ్య ప్రాధాన్యతనివ్వాలని నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమా మహేశ్వర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను జిల్లా పోలీస్ అధికారులు తనిఖీ చేసి వాటి పత్రాలను, ప్రయాణికుల పట్ల భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను పరిశీలించి డ్రైవర్లకు పలు భద్రత సూచనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడానికి ప్రధానమైన కారణం మద్యం సేవించి




వాహనాల నడపడమేనని తెలిపారు. దీనిని నివారించడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత రెండు నెలల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 2182 మందిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే 535 మందిపై కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన చోటుచేసుకునే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిని సంబంధిత న్యాయస్థానం ముందు హాజరు పరిచి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల మార్టూరు, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ల పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించి వారిపై, వారి యాజమాన్యంపై కేసు నమోదు చేశామని తెలిపారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా గత 4 రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలతో సాయంత్రం 6 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయడం జరిగిందన్నారు.



## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఒంగోలు ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ సంధ్యారాణి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ సంధ్యారాణి అన్నారు. శనివారం ఆలూరు గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గర్భకోసవ్యాధుల శిభిరానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలూరు గ్రామ సర్పంచ్ పూనూరి మాధవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూమొంథా తుఫాను కురిసిన భారీ వర్షాల కారణంగా పశువులకు అంటువ్యాధులు సోకె ప్రభావం ఉందని పశుపోషకులు ముందు జాగ్రత్తగా పశువులకు గొర్రెలకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. 42 పశువులకు గర్భకోస వ్యాధి నిర్ధారణ చికిత్సలు, 85 పశువులకు సాధారణ వ్యాధులకు మందులు, 700 జీవాలు కు మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 65 లేగ దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ, దూడలు గేదెలు జీవాలకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రావగుంట పశు సహాయ సంచాలకులు బసవశంకర్, ఈతముక్కల అల్లూరు, కొణిజేడు పశువైద్యాధికారులు సిహెచ్ అమూల్య,చంద్రశేఖర్, సాహితీ, ఒంగోలు సంచార పశువైద్యులు, కృష్ణ సాయి భావన ఆలూరు విఎల్ఓ లక్ష్మయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో మోసపోయిన ప్రజలు : రొండా అంజిరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్:కూటమి పాలనలో అన్నీ వర్గాల ప్రజలు ఘోరంగా మోసపోయారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంటిలెక్చువల్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొండా అంజిరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. సూపర్ సిక్స్ అమలులో తీవ్ర వైఫల్యం చెందిందన్నారు. ప్రజలు, రైతులు, సామాన్య ప్రజలు అన్నీ విధాలుగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చి ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ 15 వేలు చొప్పున ఇస్తానని చెప్పి, కుంటి సాకులు చెప్పి, సగం మందికి తల్లికి వందనం పథకం ఎగనామం పెట్టినారు. రైతు భరోసా సంవత్సరమునకు రూ 20 వేలు ఇస్తానని చెప్పి, 2 సంవత్సరాలకు గాను ప్రతి రైతుకు 40వేలు ఇవ్వాల్సి ఉంటే, కేవలం రూ 5 వేల రూపాయలిచ్చి, రైతులను మోసం చేశారని విమర్శించారు. విద్యార్థులను కూడా నమ్మించి మోసం చేశారని దుయ్యబట్టారు. సంవత్సరన్నర కాలంలోనే కూటమి పాలనపై ప్రజలు విరక్తి చెందారన్నారు. రాబోయే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలు మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నట్లు రొండా అంజిరెడ్డి పేర్కొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను సిఎండి పి.పుల్లారెడ్డి తనిఖీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను సిఎండి పి.పుల్లారెడ్డి శనివారం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఉద్యోగస్తులందరూ సమయపాలన పాటించాలని అన్నారు. ఆయనతో డిఈ శ్రీనివాసరావు, ఏ.డి.ఏ. సీనానాయక్, ఏఈ భీమ నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ ఉస్మాన్ బాషా ఉన్నారు. ఈ కార్యక్రమంలో (విద్యుత్ కాంట్రాక్టర్) దొడ్డ శేషాద్రి, టిడిపిమాజీ మండల పార్టీఅధ్యక్షుడు అంబటి వీరారెడ్డి, విద్యుత్ సిబ్బంది సిఎం డి.పి.పుల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సత్కరించారు. పెద్ద దోర్నాల మండలంలో లో ఓల్టేజి వల్ల ప్రజలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలంటూ వినత పత్రాన్ని అందజేశారు. స్పందించిన సిఎండి పి.పుల్లారెడ్డి మాట్లాడుతూలో వోల్టేజీ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

### ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం లోని పి.సి.పల్లి మండలం తలకొండపాడు గ్రామానికి చెందిన 13 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానం పలికారు. తలకొండపాడు గ్రామ పంచాయితీకి చెందిన ఇద్దరు వార్డు సభ్యులు యర్రగుంట్ల ఏసురత్నం, యర్రగుంట్ల దేవదాసు పాటు మరో 11 కుటుంబాలు కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రజలు మంచి పాలన కోసం, అభివృద్ధి కోసం, ప్రజాసేవకు కట్టుబడి ఉన్న టీడీపీ పాలన పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గ్రామ స్థాయిలోనుంచే పార్టీ శక్తివంతంగా ఎదగడానికి అందరూ ఒకటిగా పని చేయాలని అన్నారు. ప్రజల సమస్యలు విని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే ప్రజల మనసు గెలుచుకోగలమన్నారు. కార్యక్రమం లో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోన్ రికవరీ ఏజెంట్లు ఆర్‌బిఐ నిబంధనలను పాటించాలి: డిఎస్పీ

కనిగిరి, మేజర్‌న్యూస్: లోన్ రికవరీ, ఏఈపిఎస్, సిఎస్‌సి ఏజెంట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వ్యవహరించాలని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కనిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని ఏజెంట్లకు పాటించాల్సిన నియమాలు, నివారించాల్సిన పలు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రికవరీ ఏజెంట్లు విధి నిర్వాహణలో ఆర్బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.రుణ వసూళ్ల సమయంలో ఖాతాదారులను భౌతికంగా లేదా మౌఖికంగా బెదిరించడం, వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం పూర్తిగా నిషేధం అని తెలిపారు. రుణ గ్రస్తులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వసూళ్లు చేసే సమయంలో వృత్తి నైపుణ్యంతో, సమయ పరిమితుల్లో (ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే) వ్యవహరించాలని సూచించారు.అలాగే ఆర్బీఐ నిబంధనల ప్రకారం శిక్షణ పొందిన రికవరీ ఏజెంట్లు మాత్రమే వసూళ్ల ప్రక్రియలో పాల్గొనాలని, ఎవరికైనా వేధింపులు లేదా



బెదిరింపులు జరిగినట్లు ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రికవరీ ఏజెంట్లను ప్రజల పట్ల మర్యాద, నైతిక విలువలు పాటించేలా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఖాజావలి, పామూరు సీఐ శ్రీనివాసరావు, కొండేపి సీఐ సోమశేఖర్, సబ్ డివిజన్ ఎస్సైలు, రికవరీ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన దరిశి

### కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### దర్శిలో ప్రారంభమైన సిఐటియు 13వ జిల్లా మహాసభలు




దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో సిఐటియు ప్రకాశం జిల్లా 13 మహాసభలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన సిఐటియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని ప్రదర్శనలో ముందు నిలిచారు. స్థానిక పొదిలి రోడ్‌లోని హొండా షోరూం వద్ద నుండి ప్రదర్శన ప్రారంభమై దర్శిలోని గడియార స్తంభం నుండి కురిచేడు రోడ్డు, అద్దంకి రోడ్డు లోని సీఐ కార్యాలయం వరకు అదేవిధంగా గడియార స్తంభం సెంటర్ నుండి ఆర్ అండ్ బి బంగ్లా వరకు ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా ర్యాలీలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకర వారి పాలెం చిన్నారులు వేసిన కోలాటం అందరిని అలరించింది అదేవిధంగా దర్శికి చెందిన ఉప్పు నారాయణ వేసిన అధిక ధరలకు వ్యతిరేకంగా భూతం వేషం ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆకర్షణంగా ప్రదర్శన జరిగింది. అనంతరము జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ప్రైవేటీకరణ విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు. కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలుఊడిగం విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కల్పన జిల్లా కార్యదర్శి తాండవ రంగారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెల్లంపల్లి ఆంజనేయులు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య రైతు సంఘం దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వర్లు సిఐటియు దొనకొండ మండల కన్వీనర్ చిరుపల్లి అంజయ్య సిఐటియు జిల్లా కమిటీ ముండ్లమూరు సభ్యులు బోడపాటి హనుమంతరావు గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా ప్రధాన కార్యదర్శి తోట తిరుపతరావు తోపాటు స్థానిక నాయకులు యు నారాయణ వెంకటేశ్వర్లు జాన్ ఉప్పు రమాదేవి పాండవ లక్ష్మి అంజిబాబు పెద్ద ఎత్తున అంగన్వాడి ఆశ భవన నిర్మాణ కార్మికులు, పంచాయతీ కార్మికులు ఎల్ఐసి ఏజెంట్లు మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సంఘాల నుండి అనేక సంఘాల నుండి జిల్లాలను నలుమూలల నుండి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

### అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.జనార్దన్‌రావు

దర్శి, మేజర్‌న్యూస్: బెల్ట్ షాపులు నిర్వహిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ ఏ.జనార్దన్‌రావు అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ విభాగం డైరెక్టర్ రాహుల్దేవ్ శర్మ ఆదేశాల మేరకు శనివారం జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.జనార్ధన్ రావు ఆధ్వర్యంలో దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ముండ్లమూరు, దర్శి, కురిచేడు, దొనకొండ మండలాలలో బెల్ట్ షాపులపై విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ ఎవరైనా సరే అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో దర్శి ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాసరావు, సిబ్బంది ఎస్.శ్రీనివాసులు, సాయిబాబా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







# దీర్ఘకాలిక లక్ష్యంతో వరద కాలువల ఆధునీకరణ

- -10 నెలల కాలంలో పది కోట్లకు పైగా సీఎంఆర్
- - పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు రక్ష
- - చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్:చిట్ట చివరి భూములకు సైతం నిరందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అకాల వర్షాలకు వరద కాలువల మరమ్మత్తులు, ఆధునికరణ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని దీర్ఘకాలిక లక్ష్యంతో భవిష్యత్తులో ఎలాంటి వరదలనైనా తట్టుకునేందుకు వరద కాలులను ఆధునికరించి శాశ్వత పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 41 మందికి మొత్తం 22 లక్షల 96 వేల 285 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. దీనిలో ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించేలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటుందని వెల్లడించారు. పది నెలల కాలంలో పర్చూరు నియోజకవర్గంలో 10కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామని ఇది చాలా గర్వకారణం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద మనసుతో ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారని వెల్లడించారు. వైద్యం కోసం ఎవరు ఇబ్బంది పడకూడదని వారికి ఇష్టమైన చోట్ల కార్పొరేట్ వైద్యం చేయించుకునే వెసులుబాటు కల్పించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వరదల కారణంగా పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి చిన్నచిన్న మరమ్మత్తులు చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్ని వరద కాలువలను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. పొగాకు కొనుగోలుకు స్టోరేజ్ లేకపోవడం వల్ల ప్రక్రియ కొంత ఆలస్యమైందన్నారు. ఉన్న స్టాక్ ను కొంత ప్రాసెస్ చేసి మళ్లీ కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు వెల్లడించారు. కొమ్మమూరు కెనాల్‌పై ఒక పారిశ్రామికవేత్త పి 4 కార్యక్రమంలో భాగంగా తన వంతు రైతులకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారని ఆ ప్రతిపాదన సాంకేతిక లోపాలు తప్పులు తడకగా ఉన్న నేపథ్యంలో ఆ ప్రాజెక్టును తిరస్కరించినట్లు చెప్పారు. రైతులందరూ ఆందోళన ఉండాల్సిన అవసరం లేదని ఎలాంటి ప్రతిపాదనలు లేదని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. వైఎస్ఆర్సిపి ముసుగులో కొందరు దీనిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆ ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రతి రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతులకు నష్టం వాటిల్లో ఎలాంటి చర్యలకు పాల్పడబోమని పేర్కొన్నారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో నేటి నుంచి సర్వ దీక్షాస్వాములకు నిత్యాన్నదానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రతిష్ట మహెూత్సవం, మహా పడి భజన కార్యక్రమం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం నుండి సర్వ దీక్షా స్వాములకు ఏటా ఆనవాయితీగా జరుగు బిక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతి నిధులు ఒక ప్రకటనలో తెలియ చేశారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా క్షేత్రంలో ఆదివారం ఉదయం మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకారాలు నిర్వహిసు_్తన్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు హరిహర సుత అయ్యప్పస్వామి వారికి గంగ పూజ, పంచామృత, అభిషేకాలతో పాటు కలశ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు శ్రీమతి వెంకట సుబ్బమ్మ గార్ల అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నుండి ప్రారంభం కానున్న బిక్ష కార్యక్రమాన్ని మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబసభ్యులు ప్రారంభిస్తారని ఆలయ ప్రతినిధులు తెలిపారు. శ్రీ అయ్యప్పస్వామి కలశ ప్రాణ ప్రతిష్ట, అభిషేకం, మహా పడిపూజ, నిత్యాన్నదాన పథకంలో సర్వదీక్షా స్వాములు పాల్గొని భిక్షస్వీకరించి శ్రీఅయ్యప్ప స్వామి కృపకుపాత్రులు కాగలరని ఆలయ ప్రతినిధులు దీక్షా స్వాములను కోరారు.

## వివాహ వేడుకలో టిడిపి నాయకులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: వాలిచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కూడలి కొండయ్య కుమారుడు కూడలి రోశయ్య వివాహ మహెూత్సవ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సయ్యద్ ఖాసిం వలి, మల్లెల వెంకట్రెడ్డి, మల్లెల వెంకటేశ్వరరెడ్డి, కోలమూడి శివశంకర్ రెడ్డి, కత్తి సాల్మన్, మండల కార్యదర్శి సుమిత్రా తిరుపతిరెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

దర్శి, మేజర్‌న్యూస్: డివిజన్ స్థాయి 69వ ఎస్‌జిఎఫ్ స్పోర్ట్స్ మేట్ అండర్ 17 ఏజీ గ్రూపు బాల బాలికలకు పోతకమూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.చంద్రమోహన్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, గుంటక బ్రహ్మ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ముండ్లమూరు ఎంఈఓ షేక్ కాలేషా, దర్శి బాలికల పాఠశాల హెచ్‌యం షేక్ ఖాదర్ మస్తాన్, చందలూరు పాఠశాల హెచ్‌ఎం గంధం గురుప్రసాద్, శేషువారిపాలెం హెచ్‌ఎం ఎం.నాగేశ్వరరావు, వెస్ట్ వీరాయపాలెం హెచ్‌ఎంపి.వెంకట్రావు, పథకమూరు పాఠశాలపిడి సోము అంజిరెడ్డి, 13మండలాల నుండి విచ్చేసిన వ్యాయామఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో డాక్టర్ లలిత్‌సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: నర్సీపట్నంలో దరిశిలో జరిగిన వివాహ కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరయ్యారు. ఇంటిలిజెన్సీ ఏఎస్ఐ నారపుశెట్టి శివరామకృష్ణ, పద్మలత కుమారుడు వివాహ కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారపుశెట్టి పాపారావు, సంఘ తిరుపతిరావు ఎ.యం.సి చైర్మన్ దారం సుబ్బారావు, యాదగిరి వాసు, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, కనకం శ్రీనివాసరావు, కర్ణ శ్రీను, కోరే లక్ష్మయ్య, చెన్నంశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వేగమంతమైన పౌర సేవలకే మనమిత్ర

### ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల వద్దకే ప్రభుత్వం ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009ను దర్శి నియోజకవర్గ ప్రజలందరూ తమ మొబైల్ ఫోన్లలో వినియోగించుకోవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సూచించారు. అందుకు అనుగుణంగా సచివాలయ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. కూటమి ప్రభుత్వం వేగవంతంగా పౌర సేవలను అందిస్తోందని, మన మిత్ర యాప్ ద్వారా 'ప్రజల చేతిలో ప్రభుత్వం' అనే భావనను సాకారం చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ 'బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తాను' అని ఇచ్చిన హామీని అమలు చేస్తూ వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పేర్కొన్నారు.

## 10న కలెక్టరేట్ 'మీకోసం' రద్దు: జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 11వ తేదీ జిల్లాకు వస్తున్నందున ఈనెల 10వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన 'మీకోసం' కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, దూర ప్రాంతాల నుంచి ఎవరూ 'మీకోసం' అర్జీలు సమర్పించేందుకు జిల్లాకేంద్రానికి రావద్దని ఆయన సూచించారు.

## ఈశ్వరయ్యకు సిపిఐ ఘన సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు మల్లయ్య లింగం భవనలో శనివారం సిపిఐ జిల్లా సమావేశం జరిగింది. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగుజ్జుల ఈశ్వరయ్యను దర్శి సిపిఐ కార్యవర్గం సభ్యులు ఈశ్వరయ్యను శాలువా కప్పి బొకేను అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ సీపీఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ కరుఫా నిధి, ఎస్.అంజిరెడ్డి, కే.బాలయ్య, కే.పెద్ద అంజనేయులు, జే.కోటేశ్వరరావు, సిహెచ్ గురుమూర్తి, కోటయ్య, రామాంజి, మువ్వా గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణ పట్ల యువతకు అవగాహన ముఖ్యం

### శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సైబర్ నేరాల పట్ల సైబర్ నేరాల నియంత్రణ పట్ల యువతతో పాటు ప్రతి ఒక్కరికి అవగాహన ముఖ్యమని సిఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. సైబర్ నేరాలు జరిగే తీరు తెన్నుల గురించి శనివారం శర్మ కళాశాలలో ఏర్పాటైన అవగాహనా సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సైబర్ క్రైమ్ కు పాల్పడే ముఠాలు అమాయకులను మోసగించి కోట్లాది రూపాయలను వారి అకౌంటు నుండి కాజేశారని ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతూనే ఉన్నాయని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన వివరాలతోపాటు ముఖ్యమైన ఆధారాలను ఎవరితోనూ పంచుకోకపోవడం శ్రేయస్కరమని తెలిపారు. ఏదైనా నేరం జరిగిన వెంటనే సంబంధిత సమాచారాన్ని పోలీసులకు బ్యాంకు అధికారులకు తెలియజేయాలని సూచించారు. సైబర్ అంబాసిడర్ ఎండ్లూరి కరుణాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నదని దానిలో భాగంగా కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన తరగతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సైబర్ నేరాలను నియంత్రించే విషయంతో పాటు విద్యార్థుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు.


Happy Birthday
PEOPLE'S LEADER
యం. అమర్‌నాథ్
టి.డి.పి. యువ నాయకులు
యం. మహేంద్రనాథ్
చీరాల నియోజకవర్గ టి.డి.పి. అధికార ప్రతినిధి
నవ శకానికి నాంది పలికిన నాయకుడు...
నవతరానికి నడకనేర్పిన నాయకుడు
మన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
చీరాల నియోజకవర్గ
తెలుగుదేశం - జనసేన - బిజెపి
పార్టీల కూటమి
శ్రీ. యం.యం. కొండయ్య గారు
శాసనసభ్యులు, చీరాల.